క్లుప్తంగా

హామీలు అమలు చేయాలి



రోడ్డును పరిశీలిస్తున్న పాల్వాయి స్రవంతి

సంస్థాన్ నారాయణపురం: ఉప ఎన్నికల హామీలు అమలు చేయాలని ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి డిమాండ్ చేశారు. జనగాం నుంచి సంస్థాన్ నారాయణపురం వరకు నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన గడ్డం ముత్తమ్మ కుంటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట మాజీ డీసీసీబీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు బైకని నరేందర్, గడ్డం రవి, శంకరయ్య, శ్రీశైలం, నర్సింహ, ఎస్కె బడే సాబ్, జైపాల్‌రెడ్డి, సైదులు, యాదయ్య, గడ్డం మల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ కమిషనర్‌ను తొలగించాలి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ చట్టం ప్రకారం సమావేశాలను నిర్వహించకుండా ఆరు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ పక్కదారి పట్టిస్తున్న ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌ను తొలగించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గుర్రం కవిత, కారుపోతుల శిరీష, ఎర్రబెల్లి మల్లమ్మ డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఖర్చుల వివరాలను, ఆదాయ వ్యయాలను కౌన్సిలర్లకు ఇవ్వకపోవడం, తిరిగి అంచనా వ్యయం కౌన్సిలర్‌లకు పంపడం నిధుల గోల్‌మాల్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు డాక్టర్ గుర్ర లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, రామచంద్రు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనువాసరెడ్డి, శ్రీనువాస్, యాదయ్య, ఉయ్యాల అంజయ్య ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని అరూర్‌లో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు గురువారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎన్ రెడ్డి సమక్షంలో గురువారం బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఉదేశ్, శివరాత్రి వేణు, ఆవుల భిక్షం, ఆవుల సరిమల్లు, శ్రీను పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

రామన్నపేట : రామన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఆన్‌లైన్ సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆయనవెంట ఇన్‌చార్జ్ నరసింహ రావు, ఆర్ఐ నగేష్, సీని యర్ సహాయకులు గాలయ్య, ఆజంఖాన్ ఉన్నారు.

ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తున్న వాహనం పట్టివేత

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ సామగ్రిని విక్రయిస్తున్న రెండు వాహనాలను మున్సిపాలిటీ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారికి కమిషనర్ శ్రీకాంత్ రూ.10వేల జరిమానా విధించారు. అధికారులు శ్రవణ్, నరసింహచారి, నాగరాజు, ఆంజనేయులు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ చేయాలని విద్యుత్ ఉద్యోగుల ధర్నా



ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

చౌటుప్పల్ : వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీఆర్‌సీ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ అమలు చేయాలన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో విజయ భాస్కర్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుమలయ్య, సూర్యనారాయణ, రమేష్, వెంకేటశ్వర్లు, జహంగీర్, భిక్షపతి, విశాల, సత్తిరెడ్డి, సలీం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భీమిడి మోహన్‌రెడ్డికి నివాళి



మోహన్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కుటుంబ సభ్యులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని సైదాబాద్ గ్రామంలో టీడీపీ నాయకుడు భీమిడి మోహన్ రెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ భీమిడి ఇందిరా, దండుమైలారం సింగిల్‌విండో చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి, అంజయ్యగౌడ్, భాస్కర్, సునిత, స్వప్న, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, సామిడి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసనలు



భువనగిరి : కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : నేతాజీ చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న నాయకులు



రామన్నపేట : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాజాపేటలో..



ఆత్మకూరు(ఎం)లో..

భువనగిరి : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తాజ్‌పూర్, తుక్కాపురం, చందుపట్ల, హన్మాపురం,అనంతారం, నాగిరెడ్డిపల్లి, నందనం, అనాజీపురం, వడాయిగూడెం, బొల్లేపల్లి, బస్వాపురం గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రకాష్‌గౌడ్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్, కస్తూరి పాండు, మహేందర్ నాయక్, కొండల్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, సర్పంచ్‌లు మల్లికార్జున్, బుచ్చిరెడ్డి, పాండు, సురేష్, శ్రీనివాస్, నోముల పద్మ, మంజుల, లక్ష్మీ, మనీష్‌గౌడ్, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష పాల్గొన్నారు.

ఆలేరురూరల్: కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి గ్యాస్ ధరలను పెంచడంపై బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో కట్టెల పొయ్యితో వంటావార్పు నిర్వహించారు.కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షుడు పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, బాలస్వామి, శ్రవణ్, కృష్ణ, పంతం కృష్ణ, సంపత్, మహేష్, ఎల్లేష్, శ్రీకాంత్, వెంకటేష్, సంపత్, ఉప్పలయ్య, రామకృష్ణ, పాండు భరత్, అంజన్, రామన్, మహేశ్వరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, బాలనర్సింహ, లక్ష్మన్, మల్లేష్, సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, పాండు, శ్రీకాంత్, రాజేశ్వరీ, శ్రవన్, కిరణ్, సుమన్, శ్యామ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీరామల జ్యోతి అయోధ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, సర్పంచ్ బాలెంల త్రివేణి, సత్యంగౌడ్, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, దేవగిరి, విద్యా సాగర్ వీరలక్ష్మి, అరవింద్ పరమేష తదితరులు పాల్గొన్నారు.

గుండాల: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించి వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ కుంచాల సుశీల, కోఆప్షన్ మెంబర్ ఎండీ.షర్ఫోద్దీన్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, దార సైదులు, జె.కొమురయ్య, రంజిత్ రెడ్డి, రవి, దయాకర్, నాగరాజు, రంగారెడ్డి, శ్రీనివాస్, మొగులాల్, అంజిరెడ్డి, సాయికుమార్, రాంమల్లు పాల్గొన్నారు.

రాజాపేట : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల కమిటీ అధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీ సెంటర్‌లో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, నాయకులు ఎంపీపీ బాలమణి, సుమలత, లక్ష్మారెడ్డి, గాల్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, తిరుమలేష్, నర్సింహులు, వీరేశం, సంతోష్ గౌడ్, ఉపేందర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ , మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీ, రైతు సమితి జిల్లా సభ్యులు బీసు ధనలక్ష్మి, నాయకులు సోలిపురం అరుణ, గనగాని మాధవి, కోరె భిక్షపతి, తవిటి లక్ష్మి, పంజాల వెంకటేషం, కాంబోజు భాను, కోరె వెంకన్న, దొండ పురుషోత్తం పాల్గొన్నారు.

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాశ్ సెంటర్ రోడ్డుపై సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పోచబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గుత్తా నర్సింహరెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, స్వామి, మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దోమల సతీష్, ఆమేర్, జగన్మోహన్, అంతటి రమేష్, దయాకర్, మాధవరెడ్డి, రమేష్, సాయి, దామోదర్‌రెడ్డి, విక్రం, సురేందర్‌రెడ్డి, అశోక్, నరేందర్, కృష్ణ, అనంతచారి, నరేష్, రాజు, ఉపేందర్, యాదయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తుందని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మన్నె శ్రీధర్, కట్టా శ్రీకాంత్‌గౌడ్, ఉప సర్పంచ్ భరత్, మెగావత్ జైపాల్, కుక్కదువ్వ ఉపేందర్, మహేష్ గౌడ్, రాంరెడ్డి, బేతాల పాండు, పాపిరెడ్డి, వెంకటేష్, జగ్గర్ల శంకరయ్య, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని జెడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కోఆప్షన్ రహేమత్ షరీఫ్, సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, బింగి మీనాపాండు, సెక్రటరీ జనరల్ పరమేశ్‌యాదవ్, బద్దునాయక్, కరుణాకర్‌రెడ్డి, మంజుల, గోనే శోభా, శ్రీనివాస్‌రెడ్డి, నల్ల శ్రీకాంత్, భాస్కర్‌నాయక్, ఐలేష్ యాదవ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

బీబీనగర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కట్టెల పొయ్యిపై వంటలను చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలి : ఎమ్మెల్యే

మోత్కూర్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రావు చౌరస్తా వద్ద గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాత్రం ప్రజల నడ్డి విరిచేలా నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మోత్కూర్ ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీలు గోరిపల్లి శారద, శ్రీరాములు జ్యోతి, నార్మల్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, కళ్యాణ్‌చక్రవర్తి, కార్యదర్శి గజ్జి మల్లేష్, తీపిరెడ్డి మేఘారెడ్డి, సత్యం గౌడ్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పేస్కేల్ వర్తింపజేయాలి

భూదాన్‌పోచంపల్లి : వీఆర్ఏలకు పేస్కేల్ వర్తింపజేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన వీఆర్ఏల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. వీఆర్ఏలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు ఊషయ్య, అక్బర్, బాలరాజు, బుచ్చయ్య, ఆగమ్మ, శివ, రమేశ్, వెంకటయ్య, కృష్ణ పాల్గొన్నారు.

'తొలి అడుగు' పుస్తకావిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని లింగవారిగూడెం గ్రామానికి చెందిన కత్తుల బాలకృష్ణ (బాలు) రాసిన కవిత్వాల మొదటి సంపుటి తొలి అడుగు పుస్తకాన్ని గురువారం షాద్‌నగర్‌లో ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఫ్‌సీఎస్ వ్యవస్థాపకులు థామస్ రెడ్డి, డాక్టర్ గీత, రవికుమార్, బాలకృష్ణ రాములమ్మ నరసింహ, రాంబాబు పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రామకృష్ణారెడ్డి

మోత్కూర్ : ఆరాధ్య ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాగిబావిలో ఆరాధ్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంపాక నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, విష్ణుమూర్తి సొామన్ పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై విచారణ

రాజాపేట : మండలంలోని చల్లూరు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఆ గ్రామ రైతులు టిప్పర్లను అడ్డుకుని అధికారులకు అప్పగించారు. ఈమేరకు గురువారం తహసీల్దార్ రవికుమార్, మైనింగ్ రీజనల్ ఇన్‌స్పెక్టర్ అనిత, ఐబీ ఏఈ విజయ్, రెవెన్యూ ఆర్ఐ ప్రభుదాస్, సర్వేయర్ దేవ్ సింగ్‌లు విచారణ చేపట్టారు. రైతులు సుధాకర్, ఎల్లయ్య, నర్సయ్య, రాజు, మధు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

సంస్థాన్ నారాయణపురం: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై చర్య తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పలువురు ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, గుజ్జ పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాణిక్‌రెడ్డిని గెలిపించాలి



ఆత్మకూరు(ఎం) : ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మోత్కూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఉన్నత పాఠశాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, దొడ్డి స్వామి, మమత, బందారపు దుర్గాప్రసాద్, తొర్ర ఉప్పలయ్య పాల్గొన్నారు.

అత్మకూరు(ఎం): హైద్రాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని కోరుతూ గు ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం కప్రాయపల్లి, కూరెల్ల, కొరటికల్ ఉన్నత పాఠశాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాచారి, జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ తొర్ర ఉప్పలయ్య, మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శి జూకంటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ బస్టాండ్‌లో బస్సులు ఆపాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్టకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులను పట్టణ బస్టాండ్‌లో ఆపాలని కోరుతూ అఖిపక్షం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి యాదగిరిగుట్టకు వచ్చే బస్సులను బస్టాండ్‌లో ఆపకుండా రోడ్డుపైనే దింపడం సరైంది కాదన్నారు. రోడ్డుపైనే భక్తులను, విద్యార్థులను దింపడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం డిపో కార్యాలయ అధికారులకు వినతి అందజేశారు. ఈ ధర్నాలో అఖిలపక్షం నాయకులు కళ్లెం కృష్ణ, కాటబత్తిని ఆంజనేయులు, మంగ నర్సింహులు, ముక్కెర్ల మల్లేశం, శ్రీనివాస్, బబ్బూరి శ్రీధర్, జోగయ్య, జంగమ్మ, పెంటయ్య, నర్సింగ్, భిక్షపతి, సాంబేష్, కృష్ణ, సతీష్‌రాజ్, గుండు నర్సింహ, బాలయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

గుండాల: మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ జన్మదినం వేడుకలను గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, నాయకులు మధన్ మోహన్ రెడ్డి, రమేష్, నర్సింహ, నాగన్న, దివాకర్ రెడ్డి, పరశురాములు, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అనురాధపాండు, రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన



గ్యాస్ సిలిండర్లకు పూలదండలు వేసి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక రైతు బజార్ వద్ద గ్యాస్ సిలిండర్లకు పూలదండలు వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, మజహర్, అవైస్‌చిస్తీ, పిట్టల బాలరాజు,నాగరాజు, గోవర్ధన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో ఆకాశాన్నంటిన గ్యాస్ ధరలు



యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



వలిగొండ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

యాదగిరిగుట్ట: మోదీ పాలనలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు బండపల్లి నర్సయ్య, పుష్ప, భాగ్యమ్మ, విజయలక్ష్మి, స్వరూప, కంబాల వెంకటేష్, మన్సూరు పాష, శంకర్, వెంకటేష్, చారి పాల్గొన్నారు.

భువనగిరి : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే దగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, నాయకులు గుండ్ల లక్ష్మయ్య, పుట్ట రమేష్, చింతల మల్లేష్, నరసయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, జానమ్మ, అందాలు, రాజారెడ్డి, కళ్యాణి, జంగ సరళ, పూలమ్మ, లక్ష్మి, విజయ, అలియా బేగం ఉన్నారు.

రాజాపేట : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు హేమలత, చంద్రకళ, చక్రపాణి, ఐలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గణేష్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, మహేష్, శీలం స్వామి, బొడిగ సుదర్శన్, అభిలాష, సాయి కుమార్, యాదయ్య,యాదగిరి, దేవేందర్, భిక్షపతి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పొట్ట శంకరయ్య, నరసింహ, అంజయ్య, మల్లారెడ్డి, జనార్ధన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండూరి వెంకటేష్, రొండి నర్సింహ, రాములు, బద్దుల సుధాకర్, బోయ మంకులు, ఉడుత రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ధరలు పెంచి పేదల నడ్డివిరుస్తున్న కేంద్రం

మోత్కూరు: గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వ పేదల నడ్డి విరుస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ గ్యాస్, డిజిల్ ధరలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మల్లేశం, లక్ష్మీనారాయణ, గొలుసుల యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ తిరుగుడు మమతా మల్లికార్జున్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అస్మా, శ్రీనివాస్, ముత్యాల స్వామి, నవీన్, శ్రీనివాస్, సుధారాణి, సునీత, శాంతి, మమత, రజిత, సాహితీ, పారిజాత, లావణ్య, మంజుల, ప్రవీన్, విజయ, భార్గవి, అనిత, ధనలక్ష్మీ, గాయత్రీ, రాజేశ్వరీ పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలోని కనక దుర్గా మాత ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోతత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, సర్పంచ్ కుండె పద్మ, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, పంజాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి రాజుకు నివాళి

గుండాల: మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం రాజు కుటుంబ సభ్యులను టీపీసీసీ కార్యదర్శి బీర్ల అయిలయ్య పరామర్శించారు. అనంతరం రాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, సర్పంచ్‌లు శ్రీనివాస్, రాంరెడ్డి, సోమ నర్సింహారెడ్డి, కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

వినయబాబును గెలిపించాలని ప్రచారం

చౌటుప్పల్ : హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీటీఎఫ్ అభ్యర్థి వినయబాబును గెలిపించాలని కోరుతూ పలువురు టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు గురువారం మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోటీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, సతీష్ కుమార్, వెంకట్‌రెడ్డి, అమృతాచారి పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పీవీ శ్యామ్‌సుందర్‌రావు సౌజన్యంతో ఆయుష్మాన్ భారత్ పథకంలో పేర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, సుశీల, యాదగిరి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని కంచెనపెల్లిలో గల శ్రీ కనకదుర్గా మాత ఆలయ అభివృద్ధికి గురువారం కూసు మల్లారెడ్డి అండమ్మ దంపతుల కుమారుడు వేణు రెడ్డి రూ. 60 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మారెడ్డి మల్లా రెడ్డి,జక్క రవీందర్ రెడ్డి,జక్క జంగా రెడ్డి,పన్నాల మల్లా రెడ్డి,కొలిచెలిమి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.